జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 26 | నవంబర్ | 2025 ♦ పేజీలు : 6



# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

- ♦ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ♦ విద్యార్థుల నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం
- ♦ పదవతరగతి ప్రాక్టీస్ పరీక్షలు రాయడం వల్ల ఒత్తిడి దూరం అవుతుంది
- ♦ మధిరలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనం చేసిన జిల్లా కలెక్టర్



2లో...



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ఠ చర్యలు

- ♦ 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణ సొమ్ము జమ
- ♦ ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ

**మధిర ప్రజా జ్యోతి :** మధిర నియోజకవర్గం లోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.మధిర నియోజకవర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం

మిగతా 2 లో...



# డ్వాక్రా మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే రాగమయి
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయటమే సీఎం లక్ష్యం
- ♦ ఇందిరమ్మ చీరలతో అలరించిన డ్వాక్రా మహిళలు
- ♦ ఏడాదికాలంలో 10 కోట్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

**సత్తుపల్లి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):** కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష్యం అని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సిద్దారం రోడ్ లో గల ఎమ్ ఆర్ గార్డెన్ లో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సీతక్క,ఆనాటి నుండి ఇప్పటివరకు మహిళలకు ఎంతగానో చేయూతగా ఉన్నారని, ప్రమాద బీమా అందించి, రుణాలను

మిగతా 2 లో...

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.శ్రీజ
- ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో మంగళవారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కేటాయించిన విధులు సమర్థవంతంగా

మిగతా 2 లో...

# ఇసుక లేక మూతపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు

- డిప్యూటీ సిఎం ఆదేశాల్ని ధిక్కరించిన మండల అధికారులు
- లబ్ధిదారుల కలలు కూలే పరిస్థితి
- మీనవోలు–తక్కెళ్ళపాడు రేవుల వద్ద మాఫియా దౌర్జన్యం
- 20 రోజులుగా ఇసుక రాకుండా నిర్మాణాలు నిలిచివేత
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ఇసుక మాఫియా పంజా
- అధికారుల మౌనం ప్రశ్నార్థకం
- ఇసుక కొరతతో పునాది వద్దే ఆగిన నిర్మాణాలు
- ఇళ్ల నిర్మాణం కాగితాలపైనే మిగిలే ప్రమాదం
- ఇసుక కోసం రోజూ తిరుగుతున్న లబ్ధిదారులు
- అధికారుల నిర్లక్ష్యంపై లబ్ధిదారుల ఆగ్రహం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇసుక కొరతతో నిలిచి పోయే పరిస్థితి ఏర్పడింది. ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపనల సమయంలోనే “ఇందిరమ్మ ఇళ్లకు ఎలాంటి ఇసుక కొరత లేకుండా అవసరమైన



మిగతా 2 లో...

# ద్వాక్రా మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి...)

మాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ కే దక్కిందని, మన నియోజకవర్గంలో 124 మందికి రుణమాఫీ చేసిన ఘనత సీతక్క వచ్చిన తర్వాతనే జరిగిందని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఏమీ లేవని,కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల అభివృద్ధి జరుగుతుందని, మహిళల కోసం బస్సులు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, చిన్న చిన్న వ్యాపారాలు, సోలార్ వడ్డీ లేని రుణాలను అందించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఏడాది కాలంలోనే సత్తుపల్లి నియోజకవర్గానికి వడ్డీ లేని రుణాలను 10 కోట్లు అందించిన ఘనత మన డ్వాక్రా మహిళలకు దక్కిందన్నారు. మహిళలు ఆర్థికంగా కుటుంబానికి చేయూతగా ఉండాలని, చిన్నచిన్న యూనిట్స్ ఏర్పాటు చేసుకొని, తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని, పదిమందికి ఆదర్శంగా ఉండే విధంగా వ్యాపార అభివృద్ధి రంగంలో ముందు ఉండాలని తెలియజేశారు. మహిళలకు ఒక మహిళా మార్ట్ కావాలని సీఎం దృష్టికి తీసుకెళ్లానని, సానుకూలంగా స్పందించిన సీఎం త్వరలో పరిష్కారం చూపుతానని అన్నారు. మహిళలకురూ.. 4,67,35,000 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరలను డ్వాక్రా మహిళలు ధరించి ప్రత్యేక ఆకర్షణలు నిలిచారు. శాసన సభ్యురాలు అందరి సమక్షంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్కకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ ఏర్పడిన ఆనతి కాలంలోనే ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు,వడ్డీ లేని రుణాలు,ఉచిత బస్, బ్యాంక్ లింకేజ్ రుణాలు,పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టే బాధ్యత,మహిళా క్యాంటీన్ లు, వంటివి ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇదే అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు ,ఏపీఎం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,భాగం నీరజా,పసుమర్తి చందర్ రావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్, యూనిస్,రామారావు,షరీఫ్, జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు,మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వర్తించాలన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎఫ్ఎస్ టి టీములు,జోనల్ అధికారులు, రూట్ అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణకు కావాల్సిన వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు.వాహనాల ఆవశ్యకత ను బట్టి ఏర్పాట్లు ఉండాలన్నారు. రవాణా,విద్యాశాఖ, పంచాయతీ శాఖలు వాహనాల ఏర్పాట్లపై సమన్వయం చేసుకోవాలన్నారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి లకు సంబంధించి 15 బృందాల ఏర్పాటు చేయాలన్నారు. మండల అభివృద్ధి అధికారులతో సమన్వయం చేసుకొని బృందాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది భోజనాలు, టిఏ లపై ఖర్చుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు.ఎంసిఎంసి కమిటీ ఏర్పాటు చేది,ఖర్చుపై పర్యవేక్షణ చేయాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి నోటిఫికేషన్ నాటి నుండి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి సేకరణ పూర్తిచేయాలన్నారు. పీవో,ఏపీవో ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా పూర్తిచేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,జిల్లా కేంద్రంలో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఎంవిఐ వెంకటరమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి.లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2



మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా,ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు,మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

**మధిర ప్రజా జ్యోతి :** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, మంచి ఆరోగ్యం ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని క్రిష్టాపురం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం ను కలెక్టర్ సందర్శించారు. పరిసరాలను తిరుగుతూ, పడకగదులు, బాత్ రూంలు, త్రాగు నీరు, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఏలా ఉంటుంది, రుచిగా కూరలు పెడుతున్నారా, మెనూ ప్రకారం భోజనం, గుడ్డు, చికెన్ కర్రీ వడ్డిస్తున్నారా, పప్పు, సాంబారు నాణ్యంగా ఉంటున్నాయా అని కలె



క్టర్ భోజనం చేస్తూ, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పదవ తరగతి గదిలో విద్యార్థులకు పరీక్షలకు సంసిద్ధంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు.అనంతరం మునగాల కృష్ణాపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించాలని, నాణ్యతలో ఏలాంటి లోపం ఉండవద్దని అన్నారు. గురుకుల పాఠశాలలో అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడతారని వివరించారు. మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. 10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎర్లీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఇవో దీక్షా రైనా, మధిర తహసీల్దారు రాంబాబు, హెడ్ మాస్టర్ రాములు, సైదులు, టీచర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# తురకగూడెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన.

- ♦ అంతర్గత రోడ్లకు మహర్దశయ.
- ♦ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు.

**పాలేరు ఆర్.సి నవంబర్ 25 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో అంతర్గత రోడ్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో 15 లక్షల రూపాయల సీసీ రోడ్లు మంజూరు అయ్యాయి. మంగళవారం సీసీ రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తురకగూడెం గ్రామ అభివృద్ధికి అండగా నిలిచారు .ఇప్పటికే గ్రామంలో 20 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. మరల గ్రామానికి 15 లక్షల రూపాయల మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారు అన్నారు.. గతంలో ఏ రోడ్ చూసినా బురదమయంతో దర్శనం ఇచ్చేవి మంత్రి పొంగులేటి చొరవతో గ్రామంలో అంతర్గత రోడ్లకు మహర్దశయ కలిగింది. రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర వెంకన్న , కన్నెబోయిన నరేష్ ,గణపారపు మల్సూరు , ఫీల్డ్ అసిస్టెంట్ వసుకుల రామారావు ,బుర్ర మమత ,దాసరి నరేష్ , గుంటి లక్ష్మణ్ , మల్లయ్య ,కృష్ణయ్య ,హనుమయ్య ,నాగరాజు , మునేష్ ,సత్యం ,మంగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఇసుక లేక మూతపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి...)

చోట వెంటనే ఇసుక డంపులు ఏర్పాటు చేయాలి" అని మండల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా... ఆ ఆదేశాలను పట్టించుకోకుండా ముందుచూపు లేని అధికారులు నిర్మాణాలను ప్రశ్నార్థకంగా మార్చారు.కట్టెలేరు పరివాహక ప్రాంతంలోని మీనవోలు–తక్కెళ్ళపాడు రేవుల నుండి రావలసిన ఇసుకను 20 రోజులుగా ఇసుక మాఫియా అడ్డుకుంటున్నందువల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి, పునాది వద్దే పనులు ఆగిపోయాయి. స్థానికుల వివరాల ప్రకారం, కొంతమంది స్వార్థపరుల కారణంగా ఇందిరమ్మ ఇళ్లకే ఇసుక తోలనీ ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇసుక సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించకపోతే వచ్చే రెండు–మూడు రోజుల్లో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తులు చేసినా స్పందన లేకపోవటంపై అసహనం వ్యక్తమవుతోంది. మండల నేతృత్వం తక్షణమే జోక్యం చేసుకొని, ఇసుక కొరతను తొలగించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నగర మేయర్ పునుకొల్లు నీరజ

- వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



రఘునాథపాలెం ప్రజా జ్యోతి:రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఖమ్మం నియోజకవర్గం సంబంధించి 996 మహిళా సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు,రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.సన్న బియ్యం ప్రభుత్వం అందించడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు పలు చోట్లకు వెళ్లి పని చేసుకునే సౌలభ్యం లభించిందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు ఐకమత్యంతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి చేరుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. రఘునాథపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ మంత్రివర్యులు అమలు చేస్తున్నారని, ఇక్కడే సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, స్వామి నారాయణ విద్యాసంస్థలు, మెడికల్ కళాశాల సైతం ఏర్పాటు అవుతున్నాయని అన్నారు.పిల్లలను మంచిగా చదివించి,ఉన్నతులను చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ, ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించి 1395 మహిళా స్వయం సహాయక సంఘాలకు గాను, 996 సంఘాలకు 99.95 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బును స్వయం సహాయక సంఘ సభ్యులు ఒక గ్రూప్ గా కూర్చొని, ఆలోచన చేసి,సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మనకు ఇచ్చిన దానిని పదింతలు చేసేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై. హన్మంత రావు,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కార్పొరేటర్లు లక్ష్మి,నీరజ, వైష్ణవి, రఘునాధపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఏపిఎం జ్యోతి, మండల సమాఖ్య బాధ్యులు శ్రీలక్ష్మి, ఉపేంద్రమ్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మీ డబ్బు, మీ హక్కు పై ఈ నెల 28న జిల్లాలో శిబిరం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:స్థానిక కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమం అక్టోబర్ 01 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని అన్నారు.క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు,డివిడెండ్లు,మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని కలెక్టర్ తెలిపారు.జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయని కలెక్టర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోను ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ నెల 28 న శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు, బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ,శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాం కుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చని, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యాసెక్టమి అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవం పై అవగాహన సమావేశం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి. రామారావు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, జిల్లాలో 21-11-2025 నుండి 04-12-2025 వరకు పక్షం రోజులపాటు వైద్య ఆరోగ్య సిబ్బందికి వ్యాసెక్టమి అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవం పై అవగాహన కల్పించడానికి మొదటి అంతస్థులోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు.కుటుంబ సంక్షేమ, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే పురుషుల భాగస్వామ్యం తప్పనిసరి అని, ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన కుటుంబం, పురుషుల భాగస్వామ్యంతోనే ఈ కల నిజం అవుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు.పురుషులకు కోత, కుట్టు లేని వ్యాసెక్టమి ఎన్ ఎస్ వి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సులువైనది, సురక్షితమైనది.భర్తగా ఇది పురుషుల బాధ్యత, కేవలం ఐదు నిమిషాలలో ఈ ఆపరేషన్ చేయబడుతుంది. అపోహలు వీడండి. ఈ ఆపరేషన్ వలన శరీర పటుత్వానికి గాని దాంపత్య జీవితానికి గాని ఎలాంటి ఆంటంకం రాదు. కుటుంబ నియంత్రణ సేవలు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహిస్తామని,మహిళలకు చేసే ట్యూబెక్టమి ఆపరేషన్ కన్నా పురుషులకు చేసే వాసేక్టమి ఆపరేషన్ చాలా సులువైనది,మెరుగైనది, కోత,కుట్టు లేనిది, ట్యూబెక్టమి వల్ల మహిళలకు కోత పెట్టాలి, కుట్లు వేయాలి, నొప్పి వుంటుంది, రిస్క్ ఉంటుంది,అనెస్తీషియా ఇవ్వాల్సి ఉంటుంది,7నుంచి 10 రోజుల వరకు పూర్తి రెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది, కాబట్టి మహిళల బాధ, ఫీజికల్ బర్డెన్ తగ్గించడంలో వాసెక్టమి మంచి ఎంపిక కాబట్టి పురుషుల భాగస్వామ్యం పెంచాలని,ఫ్యామిలీ ప్లానింగ్ బాధ్యతను భార్య భర్తలిద్దరు సమానంగా పంచుకోవాలని, ఎన్ ఎస్ వి అనేది సురక్షితమైన, సులభమైన, తక్కువ నొప్పితో కూడిన, దీర్ఘకాలిక సురక్షితమైనది,పురుషుల సామర్థ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదుకాబట్టి పురుషుల భాగస్వామ్యన్ని పెంచే విధంగా వారికి పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి. రామారావు తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. బి. చందు నాయక్, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 180 అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం



సత్తుపల్లి నవంబర్25(ప్రజా జ్యోతి ):పట్టణ శివారులోని శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి విగ్రహ దాత,మహారాష్ట్ర నాందూర వాస్తవ్యులు వెంకట ఫణీంద్రబాబు,వాణి రాధిక దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి,దీక్షాదారులు 180 మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దంపతులను స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీ వరకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శివకుమార్, అన్నదాన కమిటీ ఇంచార్జ్ భీమిశెట్టి శ్రీనివాసరా వు, వెంకట సురేష్ ఆచార్యులు, గోదా సురేష్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కేతేపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ




తల్లాడ, నవంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఇందిరమ్మ చీర సారె పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తల్లాడలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## తల్లాడలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ



తల్లాడ, నవంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఇందిరమ్మ చీర సారె పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తల్లాడలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ దీపిక తాళ్లూరి భాగ్యలక్ష్మి స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు దగ్గుల నాగమణి, దగ్గుల వెంకటలక్ష్మి, పూలపల్లి కృష్ణవేణి, దగ్గుల చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధంగా నిర్వహించాలి

- ఎంపీడీవో ఎంపీవో



**కారేపల్లి, నవంబర్ 25, ప్రజా జ్యోతి :** పంచాయతీ ఎన్నికలను సమర్ధంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు కీలకపాత్ర పోషిస్తారని సింగరేణి మండల ఎంపీడీఓ, పి. శ్రీనివాసరావు, ఎంపీఓ ఎం. రవీంద్ర ప్రసాద్ లు అన్నారు. మండల కేంద్రంలో గల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనింగ్ రాజేశ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులు సహకరిస్తుంటారని, మండలంలో 13 క్లస్టర్లకు గాను 13 మంది రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల ప్రక్రియ, 41 గ్రామ పంచాయతీలకు 41 మంది సహాయ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు. కాబట్టి వీరికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం నిర్ణయిందని చెప్పారు.

## మాక్ పార్లమెంటు నిర్వహించిన త్రివేణి విద్యార్థులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ పరిపాలన దక్షతను, విద్యార్థులకు అవగాహన ఇప్పించుట కొరకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో మాక్ పార్లమెంటును నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి మాతృభాషతోపాటుగా జీవనోపాధికి అవసరమైన ఆంగ్ల భాషను అజెండాగా తీసుకొని ఎగువ సభ దిగువ సభలను విద్యార్థినీ విద్యార్థుల చేత నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు తాము తీసుకున్న పాత్రలలో తమ నైపుణ్యతను ప్రదర్శించి పరవశింప చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి –త్రివేణి విద్యాసంస్థల అధిపతి వై వెంకటేశ్వరావు, సి ఆర్ ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సోషల్ క్లబ్ మెంబర్స్, తదితరులు పాల్గొని హర్షద్వానాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీసీలకు నష్టం జరిగే జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలి

- జీవో కాపీలున్న దగ్ధం చేసిన
- ఖమ్మం జిల్లాబీసీ జేఏసీ చైర్మన్ పిండి ప్రోలు రామమూర్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం ఖమ్మం జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల దగ్గర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వంజీవో నెంబర్ 46 కాపీలను దగ్ధం చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తా అని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ లో అన్ని పార్టీల మద్దతు తో ఏకగ్రీవంగా 42 శాతం రిజర్వేషన్లు ఆమోదం తెలిపినంక అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో బిల్లు పెట్టి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలి అందుకోసం ఇండియా కూటమి పార్లమెంటులో మాట్లాడాలి అవసరమైతే ప్రైవేట్ బిల్లు తెచ్చి బిజెపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని అప్పటివరకు ఎన్నికలు నిర్వహించకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్న కనే ఎన్నికల నిర్వహించాలని రెండున్నర కోట్ల బీసీల మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇప్పటికైనా ప్రభుత్వం జీవోను వెనక్కు తీసుకొని డిసెంబర్లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి ప్రధాని మంత్రి శ్రీనరేంద్ర మోడీ కి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లి రిజర్వేషన్లు సాధించేవరకు స్థానిక సంస్థల ఎన్నికలు ఆపాలని అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించినక్కనే ఎన్నికలకు పోతా అని చెప్పి ఈ రోజున ఎన్నికలకు వెళ్ళటం బీసీ సబ్ ప్లాన్ పెడతామని కాంగ్రెస్ పార్టీ బిసిలకు చేసింది ఏం లేదని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసనలు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ సలహాదారులు డాక్టర్ కె వి కృష్ణారావు ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ బత్తిని మధు గౌడ్ రాష్ట్ర బీసీ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు కూరపాటి రంగరాజు బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడీపల్లి కృష్ణమాచారి బిసి నాయకులు మోత్కూరు వెంకటేశ్వర చారి మొరం పాపారావు బచ్చల పద్మ చారి రాపోలు రాంబాబు పుల్లారావు లగ్సెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల జీవన గమనం ప్రశ్నార్థకం

- వ్యవసాయ రంగంలో కూలీలకు పని దొరకడం లేదు
- వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12,000 చెల్లించాలి
- మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**తిరుమలాయపాలెం, నవంబర్ 25, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీల జీవనం ఎంతో ప్రశ్నార్థం గా ఉందని రాష్ట్రంలో 55 % వ్యవసాయ భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో ఆధునీకరణ యంత్రాల వ్యవసాయం చేయడం ద్వారా వ్యవసాయ కూలీలు పని దొరకక దుర్భర జీవితం గడుపుతున్నారని మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం పొట్లపల్లి శ్రీశైలం నగర్ వేదికగా జరిగిన ఏఐపికేఎంఎస్ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో అధ్యక్ష వర్గం ఆర్ శివలింగం, ఎస్ వెంకటేశ్వర్లు, గంట శ్రీను, అధ్యక్షతనలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 50 శాతం వ్యవసాయం భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు పని పని దొరకపోవడం వ్యవసాయం యాంత్రికరణ పద్ధతిలో చేయడం ద్వారా కూలీలకు సంవత్సరం పొడుగునా పనులు దొరకట్లేదని ప్రభుత్వం వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ప్రతి వ్యవసాయ కూలికి సంవత్సరానికి 12,000 రూపాయల ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేసి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తుందని ఆయన దుయ్యబెట్టారు. పాలక ప్రభుత్వాలు పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని లేనియెడల భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు బందెల వెంకయ్య, కమ్మకోమటీ నాగేశ్వరావు, కూసు అప్పారావు, తిమ్మిడి హనుమంతరావు, ఆరెపల వెంకన్న, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటరెడ్డి, ఉన్నం నరేష్, కొల్లి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.




## బీసీలపై రాజకీయ వివక్షత దుర్మార్గం

- బిసిలకు 22శాతం రిజర్వేషన్ లను పట్టిష్టంగా అమలు చేయాలి
- బీసీ రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ పునర్ ఆలోచనచేసి న్యాయం చేయాలి
- న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం
- బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు హామీ ఇచ్చారన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున జీవో నెంబర్ 46 ప్రకారం బీసీలకు 22 శాతం అమలు అమలు చేయకుండా 11.7 శాతం అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు.జీవో 46 ప్రకారం బీసీలకు 22శాతం రిజర్వేషన్ ను అమలు చేయకుండా 11.7శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దారుణం అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు బీసీ రిజర్వేషన్లపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు.రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు ఒక్క రిజర్వేషన్ కూడా ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ బిసి రిజర్వేషన్లపై పునర్ ఆలోచన చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.బీసీలకు 22 శాతం అమలయ్యేంతవరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి జేఏసీ నాయకులు, పిట్టల నాగేశ్వరరావు,కూరాకుల నాగభూషణం, పెరుగు వెంకటరమణ యాదవ్, కొలిచెలం గీత, చల్ల హనుమంతు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 27, 28 తేదీలలో జిల్లా స్థాయి ఫిలాటెలీ ప్రదర్శన నిర్వహణ

- ఖమ్మం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ వీరభద్ర స్వామి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నవంబర్ 27, 28 తేదీలలో జిల్లా స్థాయి ఫిలాటెలీ ప్రదర్శన డి.పి.ఆర్.సి. సెంటర్ లో నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ కె. వీరభద్ర స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా స్థాయి ఫిలాటెలి ప్రదర్శన రెండు రోజులూ ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తెరిచి ఉంటుందని, నవంబర్ 28న మధ్యాహ్నం 3.00 గంటల నుండి ముగింపు కార్యక్రమం జరుగుతుందని అన్నారు.ఈ పోటీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుండి స్టాంపుల సేకరణను ప్రారంభించిన, ఫిలాటెలీ గురించి అవగాహన ఉన్న జూనియర్ కేటగిరీ 18 సంవత్సరాల వరకు ఫిలాటెలిస్టులు, సీనియర్ కేటగిరీ 18 ఏళ్లు పైబడిన ఫిలాటెలిస్టులు,పాఠశాల వర్గం ఒక విభాగం,తరగతి, పాఠశాలలోని అనేక మంది విద్యార్థులు తయారుచేసిన సామూహిక ప్రదర్శనలు మధ్య ఉంటుందని అన్నారు.కాంపిటీటివ్ క్లాస్ కు దరఖాస్తు కనీసం 3 ఫ్రేమ్ లు 48 షీట్లు A4 సైజు, గరిష్టంగా 5 ఫ్రేమ్ లు 80 షీట్లు–A4 సైజు ఉండాలని, జూనియర్ కాంపిటీటివ్ క్లాస్ లో కనీసం, గరిష్టంగా, ఫ్రేమ్ లు ఉండవచ్చని, జూనియర్ కేటగిరీకి ప్రవేశ రుసుము లేదని అన్నారు.ఎంట్రీ ఫారాలు ఖమ్మం,కొత్తగూడెం, భద్రాచలం తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంట్రీ ఫారాలను dokhammam.ap@indiapost.gov.in కు కూడా ఇమెయిల్ చేయవచ్చని తెలిపారు.ఫిలాటెలీ ప్రదర్శనలో భాగంగా నవంబర్ 27న లెటర్ రైటింగ్ కాంపిటీషన్,క్విజ్, 28న ఎస్సే రైటింగ్ కాంపిటీషన్, స్టాంప్ డిజైన్ కాంపిటీషన్ లు జరుగుతాయని,దీని ద్వారా పిల్లలు ఫిలాటెలీ, దాని ప్రాముఖ్యతపై విస్తృత జ్ఞానాన్ని పొందుతారని తెలిపారు.

# సామినేని హంతకుల అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ధర్నా ఉద్రిక్తత

- కలెక్టరేట్ ఎదుట పోలీసులు,కార్యకర్తల మధ్య తోపులాట
- సొమ్మసిల్లిన పలువురు మూడుగంటల పాటు ఆందోళన
- న్యాయం చేయాలని పాతర్లపాడు మహిళల నినాదాలు
- కలెక్టర్ బయటకు రావాలంటూ అఖిలపక్షాల నేతల డిమాండ్
- రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారకముందే నిందితుల అరెస్టు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతల డిమాండ్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్యా నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మంగళవారం చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మూడుగంటలకు పైగా ఈ ధర్నా ఏకబికిన సాగింది.ఈ ధర్నాకు బీఆ ర్ఎ స్, సీపీఐ , సీపీఐ ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీలు సైతం మద్దతు ప్రకటించాయి. హత్య జరిగి 26 రోజులవుతున్నా హంతకులను పట్టుకోవటంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చారు. రామారావు స్వగ్రామం పాతర్లపాడు నుంచి గ్రామస్తులు భారీగా హాజరయ్యారు.హంతకులను వెంటనే అరెస్టు చేసి తమ గ్రామ మాజీ సర్పంచ్ రామారావు కుటుంబంతో పాటు తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భటి విక్రమార్క, ఆయన సతీమణి నందినికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న నేటి రోజుల్లోనూ పోలీసులు, ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ పోలీసు కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.పోలీసుల భారీ మోహరింపుతో ఉద్రిక్తతకలెక్టరేట్ వద్ద ధర్నా విషయం తెలిసి పోలీసులను భారీగా మోహరించారు.నగరంలోని నాలుగు పోలీసుస్టేషన్‌లతో పాటు జిల్లా కేంద్రానికి సమీపంలోని రఘునాథపాలెం,తిరుమ లాయ పాలెం, ఖ మ్మంరూర ల్, చింతకాని,కొణిజర్ల, ముదిగొండ తదితర ప్రాంతాల నుంచి పోలీసులను భారీగా రప్పించారు.బారికేడ్‌లు అడ్డుగా పెట్టి కలెక్టరేట్‌లోకి ఎవరూ లేకుండా బందోబస్తు చేపట్టారు. నాయకులు శాంతియుతంగా ధర్నా చేపట్టాలని ముందు నుంచే సూచించటంతో కార్యకర్తలు సమయమనం పాటించారు.కలెక్టర్‌కు తమ సమస్య వివరించాలని అఖిలపక్ష నేతలు కదిలిన సమయంలో పోలీసులు ఒక్కసారిగా హడావుడి మొదలుపెట్టారు. దాంతో నిరసనకారుల్లో ఆందోళన మొదలై అడ్డుగా ఉన్న బారికేడ్‌లు, పోలీసు వలయాన్ని ఛేదించుకుని కలెక్టరేట్ గేట్ల వరకూ వెళ్లారు. లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. నాయకులు కూడా సమయమనం పాటించాలని కోరటంతో గేటు ఎదుటే బైఠాయించి నినాదాలు చేయటం,కళాకారులతో గొంతు కలిపి రామారావుతో పాటు ఎర్రజెండా అమరుల త్యాగాలను స్మరిస్తూ గీతాలాపన చేశారు. ఉదయం 11.30 గంటలకు మొదలైన ధర్నా మధ్యాహ్నం 2.45 గంటల వరకూ సాగింది. అధికారపార్టీకి పోలీసుల గులాంగిరీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

అధికారపార్టీకి పోలీసులు గులాంగిరీ చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) నాయకున్ని హత్యచేస్తే ఆ పార్టీ నాయకులు అడక్కపోతే ఎవరడుగుతారని పోలీసు కమిషనర్ సునీల్‌దత్‌ను ప్రశ్నించారు. ఇదీ ముమ్మాటికీ రాజకీయ హత్య అంటే భయపెట్టే రీతిలో ఖమ్మం సీపీ వ్యవహారం ఉందన్నారు. రామారావుది పూర్తిగా రాజకీయ హత్య, కాంగ్రెస్ పార్టీ చేసిన హత్య ఇదని పునరుద్ఘాటించారు. సీపీ కాంగ్రెస్ పార్టీ నాయకునిలా వ్యవహరిస్తున్నారన్నారు. కలెక్టర్,సీపీ ఇలానే స్పందించకుండా నిందితులను అరెస్టు చేయకుండా ఉంటే దీనిని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుచుతామని హెచ్చరించారు.పోలీసులు ఇలా పక్షపాతంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టం పట్ల గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. చట్టప్రకారం నిందితులను అరెస్టు చేయాలని కోరుతున్నాం ప్రజలనుకుంటే శిక్షించలేరా అని నిలదీశారు.రామారావు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సీపీని,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.హాస్యాస్పదంగా పోలీసు విచారణ: పోతినేని సుదర్శన్‌రావుపోలీసు విచారణ అత్యంత హాస్యాస్పదంగా సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. హంతకులను పట్టుకునే దిశగా కాకుండా పక్కదారి పట్టించే రీతిలో విచారణ సాగుతోందన్నారు.పోలీసులపై మల్లు భట్టివిక్రమార్క,ఆయన భార్య నందిని ఒత్తిడి పనిచేస్తోందన్నారు. మధిర నియోజకవర్గంలో జరుగుతున్న దురాఘతాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిసారించాలని కోరారు. ఖబడ్దార్ భట్టి ఈ హత్యకు ఆయనే బాధ్యత వహించాలి.లేనిపక్షంలో ఇది మరింత ఉధృతరూపం దాల్చుతుందని హెచ్చరించారు. హంతకుల పట్టుకునే వరకూ ఆందోళనలు సాగుతాయని పేర్కొన్నారు.ఇదీ రాజకీయ హత్యే సీపీఐ,బీఆర్ఎస్, న్యూడెమోక్రసీ నేతలుసామినేని రామారావుది ముమ్మాటికీ రాజకీయ హత్యేనని, హత్యకేసులో నిందితులను తేల్చటంలో పోలీసుల వైఫల్యం కనిపిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకుని, హంతకులను శిక్షించకపోతే శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రామారావు హంతకులు ఇండ్లలో ఉంటే మనం ఆందోళనలు చేయాల్సి వస్తుందంటే ప్రభుత్వ యంత్రాంగం తీరు ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న భట్టి తీరును తప్పుబట్టారు. దర్యాప్తు సక్రమ పద్ధతిలో సాగట్లేదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ఆరోపించారు.కేసు విచారణలో పోలీసు శాఖ కట్టకథలు అల్లుతోందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేశ్,కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మాదినేని రమేశ్, బంతు రాంబాబు, బండి పద్మ, మధిర, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాలరావు, శీలం వెంకట్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు,ఎం.సుబ్బారావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ,సామినేని రామారావు సతీమణి స్వరాజ్యం, కుమారుడు విజయ్,చింతకాని మండల కార్యదర్శి రాచబంటి రాము, నాయకులు జానకి రామయ్య తదితరులు పాల్గన్నారు.

---

## పిఆర్ టియు ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ఎర్రుపాలెం మండల పి ఆర్ టియు సర్వసభ్య సమావేశాన్ని మండల పరిధిలో బనిగండ్లపాడు బిసి కాలనీ పాఠశాలలో మంగళవారం ఎర్రుపాలెం మండలం పిఆర్టియు అధ్యక్షులు బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మండల ప్రధాన కార్యదర్శి బాబురావు సంఘ కార్యకలాపాల నివేదికను సర్వ సభ్య సమావేశంలో ప్రవేశపెట్టగా సభ్యులందరూ చర్చించి నివేదికను ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు, పెన్షనర్స్ బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ రెండు సంవత్సరాల కాలంలో అనేక మార్లు పిఆర్టియు రాష్ట్ర శాఖ పిఆర్టియు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని నెలకు 700 కోట్ల రూపాయలు చెల్లిస్తామని చెప్పుకొచ్చిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చెంది సంవత్సరం దాటుతున్న కూడా పెన్షన్ బకాయిలను చెల్లించలేదని ఉపాధ్యాయులు దాచుకున్న GPF, TSGLI డబ్బులు, మెడికల్ బిల్లులు కూడా నెలల తరబడి చెల్లించక పోవడం శోచనీయమని ఐదు డి ఎ లు పెండింగ్ లో ఉండటం ఎన్నడూ లేదని పిఆర్సి ఊసే లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కోసం రెండు సంవత్సరాలు సమయం ఇచ్చినా కూడా ప్రభుత్వ పెద్దలలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎలాంటి మార్పు రాలేదని అందుకే ఉద్యమ పందాను ఎంచుకున్నామని ఈ నెల 27 గురువారం ఉదయం 10 గంటల నుండి 28 సాయంత్రం నాలుగు గంటల వరకు సుమారుబి30 గంటల పాటు నిరాహార దీక్షను జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం ధర్నా చౌక్ వద్ద చేపట్టబోతున్నామని ఈ నిరాహార దీక్షకు ఎర్రుపాలెం మండలం నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని అధికారంలోకి రాకముందు ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని బూటక మాటల చెప్పి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి త్వరలోనే ఉద్యోగుల సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొగ్గుల మదన్మోహన్ రెడ్డి, ఎం.బాబురావు రాష్ట్ర బాధ్యులు షేక్ మదార్ జంగా గురునాథరెడ్డి జిల్లా బాధ్యులు సిహెచ్ వి రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు శెట్టిపల్లి సంగిరెడ్డి జిల్లా కౌన్సిలర్స్ ఎన్.లూఖ్య ఏ.రమేష్ మండల బాధ్యులు జి.చిన్నప్ప కె.రాఘవరావు వై.భవాని షేక్ రమేష్ బి.వెంకటేశ్వర్లు డి.రమణయ్య డి.గోపికృష్ణ ఎం.శ్రీనివాసరావు మరియు సీనియర్ బాధ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు




---

## వరి కోయ్యలను తగలపెట్టవద్దు

- విత్తన మొక్కజొన్న వేసే రైతులు తప్పనిసరిగా సంబంధిత కంపెనీల నుండి అగ్రిమెంటు తీసుకోవాలి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

**పాలేరు ఆర్.సి నవంబర్ 25 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని జుజురావుపేట గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య గారు సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు .వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ మరియు 1400 కిలోల కార్బన్‌డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం కుసుమంచి రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా సబ్సిడీపై పెసర మరియు వడ్ల గింజలను రైతులకు అందజేశారు. అనంతరం జజ్జనరావు పేట మరియు గట్టుసింగారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి , ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం గట్టు సింగారం గ్రామంలోని యాసంగి మొక్కజొన్న పైరును సందర్శించి రైతులకు చీడపీడల నివారణ గురించి సూచనలు చేశారు. విత్తన మొక్కజొన్న సాగు చేసే రైతులందరూ తప్పనిసరిగా సంబంధిత కంపెనీలో ఏజెంట్లనుండి అగ్రిమెంట్లు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి ,వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ , వంశీ రైతులు పాల్గొన్నారు.

